BHARATH SAMACHAR DIGITAL

5, అక్టోబర్ 2025, ఆదివారం

భారత్ సమాచార్

బతుకమ్మ వేడుకల్లో విషాదం.. నవ వధువు మృతి



భారత్ సమాచార్, నిర్మల్ జిల్లా: బైంసా మండలం వానల్పాడు గ్రామంలో బతుకమ్మ వేడుకల్లో విషాదం చోటుచేసుకుంది. ఇటీవల వివాహం చేసుకున్న నవవధువు రుషిత, తొలి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న తర్వాత తలనొప్పితో బాధపడింది. కుటుంబ సభ్యులు ఆమెకు స్థానికంగా చికిత్స అందించి, బైంసా పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అయితే, చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. ఈ ఘటన బాధిత కుటుంబంలో తీరని శోకాన్ని నింపింది.

మరిన్ని కథనాలు:

> నిర్మల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం: టోల్ ప్లాజా ఉద్యోగి మృతి

© 2025 Bharath Samachar